## ఆడసర్లపాడులో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్ పంపిణీ



**సత్తుపల్లి మే 15 (వుదయం ప్రతినిధి)**

వేంసూర్ మండల పరిధిలోని అడసర్ల పాడు గ్రామపంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ విలాసారపు పుష్పావతి తన సొంత ఖర్చులతో వేసవిలో వడదెబ్బ నుండి ఉపశమనం పొందేందుకు ఈరోజు ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్ ఓ ఆర్ ఎస్ పంపిణీ చేసినారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాటే జమలా రావు ఉపసర్పంచ్ చెన్నకేశవరెడ్డి దొడ్డ వెంకట కృష్ణారెడ్డి 270 మంది ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు

## ఘనంగా గ్రంథాలయ దినోత్సవ వేడుకలు



**చర్ల మే 15.05.2026 9 వుదయం ప్రతినిధి):**

చర్ల గ్రంథాలయంలో గంథ పాలకుడు చుక్కబొట్ల. వంశీ కృష్ణ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా 5 రోజుల పాటు నిర్వహించే సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక గ్రంథాలయాల్లో విజ్ఞానదాయకమైన, చారిత్రక పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు, పిల్లలకు సంబంధించిన రామాయణం, మహాభారతం, గరుడ పురాణం, దేశ నాయకుల చరిత్రలు తెలిపే పుస్తకాలు అందుబాటులో ఉన్నవి అని తెలిపారు.

గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలు చదవడం వల్ల మంచి క్రమ శిక్షణతో పాటుగా పోటీ పరీక్షలలో విజయం సాధించడానికి మంచి దోహదపడుతుంది ని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాహుల్ విధ్యాలయం విధ్యార్థులు, అధ్యాపకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన యంపిడిఓ



**చర్ల మే 15. వుదయం ప్రతినిధి**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను పరిశీలించిన యంపిడిఓ ఈదయ్య, సర్పంచ్ సీత. ఏపిఓ సాంబశివరావు. ఈ సందర్భంగా యంపిడిఓ మాట్లాడుతూ చెరువులను పూడిక తీయడం వల్ల నీటి నిల్వల సామర్థ్యం పెరుగుతుందని, నీరు ఇంకటం వల్ల చుట్టు పక్కల ఉన్న బావుల్లో, బోర్లలో నీటి జలలు పెరగడానికి దోహదపడుతుందని తెలిపారు. ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశాల్లో టెంట్ వేపించడం,త్రాగునీరు అందించడంతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. ఫీల్డ్ అసిస్టెంట్ లు ప్రతీ రోజు కూలీల హాజరును ఆన్‌లైన్ ద్వారా జరిగే విధంగా చూడాలని సూచించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం తో పని సమయం ఉదయం 6గంటల నుంచి 11గంటల వరకు పని కల్పించాలని తెలిపారు. ఈ పని ముఖ్య ఉద్దేశం గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వారు పనులు లేక బయట ప్రాంతాలకు వలస వెళ్ల కుండా ఉండేందుకు ఏర్పాటు చేసిన పథకం అని తెలిపారు.

## వరి కొయ్యలను కాల్చవద్దు రైతులకు అవగాహన



**కాపుగల్లు, మే 15(వుదయం)**

వరి కొయ్యలను కాల్చడం వల్ల భూసారం దెబ్బతింటుందని కాపుగల్లు పాక్స్ చైర్మన్ నంబూరి సూర్యం తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని కాపుగల్లులో వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలతో కలిసి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కొయ్యలను కాల్చడం వల్ల సేంద్రియ పదార్థాలు, నత్రజని, భాస్వరం, పొటాషియం, జింకు, సల్ఫర్ వంటి పోషకాలు తగ్గిపోతాయని తెలిపారు. పొగ వల్ల శ్వాసకోశ వ్యాధులు, వాతావరణ కాలుష్యం పెరుగుతాయని చెప్పారు. కొయ్యలను కాల్చకుండా పొలంలోనే కలియదున్నాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రశాంతి, వ్యవసాయ శాస్త్రవేత్తలు రజనీకాంత్, శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి పాలెం రజని, ఏఈవోలు ఝాన్సీ, సల్మా, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధిలో గ్రంథాలయాల పాత్ర గొప్పది డాక్టర్ హదస రాణి



**కోదాడ, మే 15(వుదయం )**

విద్యాభివృద్ధిలో గ్రంథాలయాల పాత్ర ఎనలేనిదని కెఆర్ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హదస రాణి అన్నారు. శుక్రవారం కళాశాలలో నిర్వహించిన విద్యా వారోత్సవాల్లో పాల్గొని ఆమె మాట్లాడారు. పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం పెంపొందుతుందని తెలిపారు.ఈ సందర్భంగా పీజీ లైబ్రరీ సైన్స్‌లో సీట్లు పొందిన విద్యార్థులను, నిత్య గ్రంథాలయ పాఠకులను ప్రిన్సిపల్, అధ్యాపకులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ చందా అప్పారావు, గ్రంథపాలకుడు మాతంగి యాకోబ్,

డాక్టర్ బి.సైదిరెడ్డి, నిర్మలాకుమారి, ఫ్రాన్సిస్, జి.సైదులు, శ్రీలత, ఎస్.ఎం.రఫీ, పల్లపాటి సైదులు, ఆకుల రాజు, సైదమ్మ, టి.రాజు, కేశవ్ గౌడ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ అధికారుల మౌనం.. మద్యం సిండికేట్ హవా

**రామవరంలో మద్యం సిండికేట్ వ్యాపారుల అష్టారాజ్యం**
**కొత్తగూడెం,పాల్వంచ పట్టణాల్లో మద్యం సిండికేట్ పై జిల్లా కలెక్టర్ స్పందించాలి....**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 15 (వుదయం ప్రతినిధి)**

కొత్తగూడెం పట్టణ వ్యాప్తంగా ప్రభుత్వ అనుమతితో పొందిన మద్యం దుకాణాల యజమానులే సిండికేట్ గా ఏర్పడి గ్రామాలలో బెల్ట్ దుకాణాలను ప్రోత్సహిస్తూ ఎమ్మార్పీ ధరలకు అమ్మవలసిన మద్యాన్ని సిండికేట్ గా ఏర్పడి భారీ మొత్తంలో మద్యాన్ని బెల్ట్ దుకాణాలకు వాహనాల ద్వారా సరఫరా చేస్తూ అధిక ధరలకు మద్యం పీయులకు అమ్ముతున్న సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం "నిమ్మకు నీరెత్తినట్లుగా" వ్యవహరించడం కొత్తగూడెం పట్టణ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. రామవరం లో కొంతమంది మద్యం దుకాణాల యజమానులే సిండికేట్ గా ఏర్పడి పెద్ద మొత్తంలో మద్యాన్ని బహిరంగంగానే గోదాంలో నిల్వ ఉంచి భారీ మొత్తంలో బెల్ట్ దుకాణాలకు సరఫరా చేస్తున్న సంబంధిత అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉండడం పై స్థానికుల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. "అధికారుల అండ ఉంటే కొండా అయినా కొట్టొచ్చు"అన్న రీతిలో వ్యాపారులు విచ్చలవిడిగా మద్యం నిల్వ ఉంచుతూ బెల్టు దుకాణాలకు సరఫరా చేయడం చర్చనీయాంశం. మద్యం సిండికేట్ వ్యాపారులు పట్టపగలే గోదాంలో అక్రమ నిల్వ మద్యాన్ని బెల్ట్ దుకాణాలకు సరఫరా చేస్తున్న సంబంధిత అధికారులు మాత్రం ఆఫీసులకే పరిమితమయ్యారన్న ఆరోపణలు ప్రజల్లో వినిపిస్తున్నాయి. అధికారుల మౌనం వెనుక ఉన్న ఉద్దేశం ఏంటని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. అధికారుల అండతోనే సిండికేట్ దారుల వ్యాపారం యథేచ్ఛగా కొనసాగుతుందన్న ఆరోపణలు వస్తున్నాయి. ఇలా ఎమ్మార్పీ ధరలకు అమ్మవలసిన మధ్యాన్ని బెల్టు దుకాణాలకు మళ్లించి ప్రభుత్వ నిబంధనలను బేఖాతార్ చేస్తున్న వ్యాపారులను ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొత్తగూడెం పాల్వంచ పట్టణాలలో అక్రమ నిల్వలతో ఏర్పాటు చేసిన మద్యం సిండికేట్ పై జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధిత ఎక్సైజ్ అధికారుల మౌనం పై ఆరా తీయాలని ప్రజలు కోరుకుంటున్నారు. కొత్తగూడెం ఎక్సైజ్ సీఐ వివరణ చరవాణిలో కోరగా...

కొత్తగూడెం పట్టణ ఎక్సైజ్ సిఐని మద్యం సిండికేట్ పై వివరణకు వుదయం ప్రతినిధి చరవాణిలో సంప్రదించగా.. ఆఫీసు సిబ్బంది స్పందించి మేడమ్ మీటింగ్లో ఉన్నారు అని తెలిపారు.

## మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డ భగీరథను వెంటనే అరెస్ట్ చేయాలి

**మండల సిఐటియు కన్వీనర్ మురహరి రఘు**




**దమ్మపేట మే 15 (వుదయం ప్రతినిధి ):**

మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డ బండి భగీరథను వెంటనే అరెస్టు చేయాలని,బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు డిమాండ్ చేశారు. శుక్రవారం బండి భగీరథను అరెస్టు చేయాలని దమ్మ పేటలో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మురహరి రఘు మాట్లాడుతూ బాలికపై లైంగిక దాడి ఘటన జరిగి రోజులు గడుస్తున్నప్పటికీ బండి భగీరథను అరెస్టు చేయడంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మీన మీసాలు లెక్కపెడుతుందని దుర్యోధన దుశ్యాసన లాగా రేవంత్ రెడ్డి బండి సంజయ్ కలయిక ఉందని అన్నారు. నేటి పాలకులు చెబుతున్నవి శ్రీరంగ నీతులు చేసేవి అశ్లీల అత్యాచారాలు పనులు చందంగా బండి సంజయ్ పనితనం ఉందన్నారు. పేదవాడు అనామకుడు ఎవరైనా అత్యాచారానికి పాల్పడితే 24గంటల్లో ఎన్కౌంటర్ చేసే పోలీసులు బలిసినోడు రాజకీయ అండ దండలు ఉన్నవాడు హత్యాచారానికి పాల్పడితే చట్టం మాత్రం చుట్టంగా మారుతుందని అన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని కేసులను తప్పుదోవ పట్టిస్తూ బాధిత కుటుంబాన్ని భయభ్రాంతులకు గురి చేస్తున్న వారిపై చట్టపరమైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు , కోదూరు కృష్ణ,నరసింహారావు, రాఘవయ్య,లక్ష్మీనారాయణ, రాము,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల గారిని సన్మానించిన దమ్మపేట, అశ్వరావుపేట నేతలు

**దమ్మపేట మే 15 (వుదయం ప్రతినిధి ):**

దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో శుక్రవారం ఉదయం మొట్టమొదటిసారి మంత్రిగా ప్రమాణం స్వీకారం చేసి 40 వసంతాలు పూర్తి చేసుకున్న రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను పలువురు కలుసుకొని తమ శుభాకాంక్షలు తెలిపారు. 40 సంవత్సరాలుగా ఉమ్మడి ఖమ్మం జిల్లా లో తుమ్మల నాగేశ్వరరావు చేసిన అభివృద్ధి పనులను ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు ఆయురారోగ్యాలు ఆ భగవంతుడు కలగజేయాలని, భవిష్యత్తులో మరింత ప్రజాసేవ చేయాలని వారు ఈ సందర్భంగా తెలిపారు. మంత్రి తుమ్మలను కలిసిన వారిలో తెలంగాణ ఆయిల్ ఫామ్ రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడు



ఆలపాటి ప్రసాద్, పైడి వెంకటేశ్వరరావు, అచ్యుతరావు, కె.వి నాగ ప్రసాదు, ఎర్ర వసంతరావు తో పాటు సత్తుపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, తదితరులు ఉన్నారు.

## ఐస్ తయారీ యూనిట్లపై ఆకస్మిక తనిఖీలు

**నల్గొండ, మే 15,(వుదయం):**

వేసవి కాలంలో ఐస్ వినియోగం అధికమవుతున్న నేపథ్యంలో నల్లగొండ పట్టణంలోని ఐస్ తయారీ యూనిట్లపై జిల్లా ఆహార భద్రత అధికారి ఎన్. శివశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. యూనిట్లలో పరిశుభ్రత, శానిటరీ పరిస్థితులు, ఆహార భద్రత ప్రమాణాలను అధికారులు పరిశీలించారు.తనిఖీల సందర్భంగా పలు యూనిట్లు ఎఫ్ఎస్ఎస్ఏఐ చట్టం-2006 ప్రకారం అవసరమైన ఆహార లైసెన్స్ లేకుండానే కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. ఐస్‌ను నేరుగా ఆహారంగా ఉపయోగించకపోయినా చేపలు, పండ్లు, మాంసం వంటి ఆహార పదార్థాలతోప్రత్యక్షలేదాపరోక్ష సంబంధం ఉండేందున ఆహార భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించారు.అలాగే "బాహ్య వినియోగం కోసం మాత్రమే" అనే బోర్డులు లేకపోవడం, ఆర్వో ప్లాంట్లలో



యూవీ ట్రీట్‌మెంట్ వ్యవస్థ లేకపోవడం, నీటి నిర్వహణ రిజిస్టర్లు, ఐస్ సరఫరా వివరాలు, ఉత్పత్తి రికార్డులు నిర్వహించకపోవడం గుర్తించినట్లు తెలిపారు. నీటి నాణ్యత పరీక్ష నివేదికలు, మైక్రోబయోలాజికల్ టెస్ట్ రిపోర్టులు కూడా అందుబాటులో లేవని వెల్లడించారు. ఎఫ్ఎస్ఎస్ఏఐ నిబంధనల ప్రకారం నిర్దిష్ట వ్యవధిలో మైక్రో బయోలాజికల్ పరీక్షలు నిర్వహించడం తప్పనిసరి స్పష్టం చేశారు. ఐస్ బార్‌ల లోడింగ్ ప్రాంతాల్లో ఎలివేటెడ్ ప్లాట్‌ఫారమ్‌లు లేకపోవడం వల్ల కలుషితమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అనంతరం అది ఫంక్షన్ హాల్‌కు తరలిస్తున్నట్లు నిర్ధారించి నిర్వాహకులకు అవగాహన కల్పించి వదిలివేశారు. ఇకముందు ఫుడ్లైసెన్స్ సంబంధిత పత్రాలతోనేమాంసంరవాణా చేయాలని సూచించారు.

## మధిర గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ప్రారంభం

**మధిర, మే 15, వుదయం ప్రతినిధి:**

మధిర పట్టణంలోని గ్రంథాలయంలో బుధవారం నిర్వహించిన విద్యా వారోత్సవాల సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ సెక్రటరీ మిర్యాల వెంకటరమణ గుప్తా,మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోన ధని కుమార్ కలిసి పుస్తక ప్రదర్శనను ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజ అభివృద్ధికి విద్య ఎంతో కీలకమని, పుస్తకాలు మనిషికి మంచి మిత్రులని తెలిపారు. గ్రంథాలయాలను విద్యార్థులు,యువత ఎక్కువగా ఉపయోగించుకోవాలని, జ్ఞానం సంపాదించేందుకు పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఇలాంటి విద్యా వారోత్సవాలు విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంచడంతో పాటు వారి సృజనాత్మకతను వెలికితీయడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను ప్రశంసిస్తూ, ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నకరికంటి రాజేశ్వరి, శ్రీ పాలశెట్టి వెంకట్రావు,కాంగ్రెస్ నాయకులు వంగవీటి రాజశేఖర్, నకిరేకంటి గోవింద్, మాధవరపు నాగేశ్వరరావు,లైబ్రేరియన్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పుస్తక పఠనంతోనే ప్రపంచ విజ్ఞానం సాధ్యం

**ఘనంగా నవచేతన పుస్తక ప్రదర్శన ప్రారంభం**
**చిలుకూరు మే 15: (వుదయం)**

మండల కేంద్రంలోని బాపూజీ శాఖ గ్రంథాలయంలో శుక్రవారం నిర్వహించిన విద్యా వారోత్సవాల సందర్భంగా ఎంఈవో గుజ్జుల నరసింహారెడ్డి, సర్పంచ్ కొలు పుల్లమ్మ నాగయ్య,కలిసి పుస్తక ప్రదర్శనను ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజ అభివృద్ధికి విద్య ఎంతో కీలకమని, పుస్తకాలు మనిషికి మంచి మిత్రులని తెలిపారు. గ్రంథాలయాలను విద్యార్థులు,యువత ఎక్కువగా ఉపయోగించుకోవాలని, జ్ఞానం సంపాదించేందుకు పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో, గ్రంథాలయ అధికారి సరవయ్య, ఉపాధ్యాయులు కోదండ రామయ్య, కైలాసపు వెంకటేశ్వర్లు, డాక్టర్ సజ్జనకుమారి, బోయిల శివ, గ్రామ పెద్దలు పిల్లుట్ల కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు,

## నాణ్యమైన విద్య కోసం ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులను చేర్పించాలి

**భువనగిరి,మే15(వుదయం) :**



ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నందున విద్యార్థులను బడిలో చేర్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. గురువారం భువనగిరి మండలం అనంతారం ఉన్నత పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల సమావేశానికి మెగా ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులను చేర్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. విద్యా వారోత్సవాలలో భాగంగా పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను,100 శాతం హాజరు నమోదు చేసిన విద్యార్థులు వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు.ఇదే కార్యక్రమంలో విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ పి.మదన్మోహన్ బొమ్మలరామారం మండలం నాగినేనిపల్లిలో జరిగిన తల్లిదండ్రుల సమావేశానికి(మెగా పీటీఎం)ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.విద్యార్థుల కోసం ప్రభుత్వం వచ్చే విద్యా సంవత్సరం నుంచి అల్పాహారాన్ని అందించడంతో పాటు, ఇంటర్మీడియట్ వరకు ఉచిత మధ్యాహ్న భోజనం అందించనున్నదని ఆయన అన్నారు.జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ కందుల సత్యనారాయణ ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట ఉన్నత పాఠశాలలో పాల్గొని ఉత్తమ ఫలితాలు వస్తున్న ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులు,ప్రజా ప్రతినిధులను కోరారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను,వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో మెగా పీటీఎంలలో అధికారులు,ప్రజా ప్రతినిధులు,జిల్లా సెక్టోరియల్ అధికారులు పెసరు లింగారెడ్డి,షేక్ జానీ ఆఫ్జన్,సీ.హెచ్.రాధ,మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జనగణన–గృహగణనలో ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలి



**భువనగిరి,మే15(వుదయం):**

జనగణన-2027 గృహగణన కార్యక్రమంలో భాగంగా ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. గురువారం అనంతారం గ్రామంలో సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లు నిర్వహిస్తున్న గృహగణన సర్వేను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఇంటింటికి వెళ్లి వివరాల నమోదు ప్రక్రియ, హౌస్ లిస్టింగ్ విధానం, కుటుంబాల వివరాల సేకరణ తదితర అంశాలను పరిశీలించి సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జనగణన 2027 అత్యంత కీలకమైందని తెలిపారు. సర్వే నిర్వహిస్తున్న ఎన్యూమరేటర్ల జనగణన నమోదు చేసేటప్పుడు తప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు. అందువల్ల ప్రజలు తమ కుటుంబ సభ్యుల వివరాలను సరైన విధంగా అందించి సహకరించాలని కోరారు. అధికారులు, ప్రజల సమన్వయంతో జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారుఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఇసుక లారీని పట్టుకున్నపోలీసులు



**దమ్మపేట మే 15 (వుదయం ప్రతినిధి ):**

శుక్రవారం ముష్టిబండ గ్రామ శివారులో తెలంగాణ ప్రభుత్వ అనుమతి లేకుండా రవాణా చేస్తున్న ఇసుక లారీని పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగింది. అని సాయి కిషోర్ రెడ్డి తెలియజేశారు ఇట్టి ఇసుక లారీ ఆంధ్ర ప్రాంతానికి చెందిన దాచారం ఇసుక ర్యాంపు, కుక్కునూరు మండలం నుండి బయలుదేరి అశ్వరావుపేట మీదగా దమ్మపేట మండలం ముష్టిబండ మీదగా వెళ్తుండగా అట్టి వాహనాన్ని పట్టుకొని, ఇసుకగల టిప్పర్ లారీ అని మరియు డ్రైవర్ ని అదుపులో తీసుకొని, అట్టి ఇసుకను లోడ్ చేయించిన వారి మీద ,రవాణా చేయించిన వారి మీద,లారీ ఓనర్ మీద, దిగుమతి చేసుకునే వారి మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడంజరుగుతుంది.,తెలంగాణ ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరైనా ఈ విధంగా అక్రమ ఇసుక వ్యాపారం చేస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొని పడతాయి. అని వారు తెలియజేశారు

## పెట్రోల్, డీజిల్ ధరల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలి సీఐటీయూ

**నల్గొండ, మే 15(వుదయం) :**

పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి యం.డి. సలీం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడాన్ని నిరసిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆటోను తాడుతో లాగుతూ నిరసన కార్యక్రమం నిర్వహించారు.



ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపు వల్ల సామాన్య ప్రజలపై తీవ్ర భారం పడుతుందని అన్నారు. గతంలో కేంద్ర మంత్రులు ప్రజలపై ఎలాంటి భారం మోపబోమని చెప్పినా, కొద్ది రోజులకే ఇంధన ధరలను భారీగా పెంచడం ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు.డీజిల్, పెట్రోల్ ధరల పెంపుతో నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగే ప్రమాదం ఉందని, దీని ప్రభావం సామాన్య ప్రజల జీవనంపై తీవ్రంగా పడుతుందని పేర్కొన్నారు. వెంటనే పెంచిన ధరలను తగ్గించి పేద ప్రజలకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు బాణాల పరిపూర్ణ చారి, భీమగాని గణేష్, పోలే సత్యనారాయణ, అద్దంకి నరసింహ, బొల్లు రవీందర్, బొట్టు శివ, పిన్నపరెడ్డి మధుసూదన్ రెడ్డి, శ్రీశైలం, శంకర్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవోకు ఘన సత్కారం

**కోదాడ మే 15(వుదయం)**



కోదాడ ఆర్డీవో సూర్యనారాయణను ఆంధ్రప్రదేశ్ రిపబ్లికన్ సేనా అధ్యక్షులు, హ్యూమన్ రైట్స్ ప్రెసిడెంట్ కొలుకులపల్లి రాయప్పమర్యాదపూర్వకంగా కలిసి బొకే, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని,

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఆర్డీవో సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రజా సేవే తమ ప్రధాన ధ్యేయమని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రిపబ్లికన్ సేనా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా బోసు బాబు, బీసీ యూత్ ప్రెసిడెంట్ ఓర్సు గోపి, ఊదర బాబురావు, రామిరెడ్డి పాల్గొన్నారు.

## 25 ఏళ్ల సేవా ప్రయాణానికి ఘన గుర్తింపు

**మధిర సేవా సమితికి నవశకం ఆధ్వర్యంలో సత్కారం.**



**మధిర మే15,వుదయం ప్రతినిధి:**

మధిర పట్టణంలో గత 25 సంవత్సరాలుగా మధిర సేవా సమితి ఆధ్వర్యంలో నిరంతరంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అండగానిలుస్తున్నందుకు గాను నవశకం సేవా సంస్థ ఆధ్వర్యంలో మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావుని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమాన్ని నవశకం నిర్వాహకులు మేకల రమేష్,కూరపాటి సురేష్ నిర్వహించారు.సమాజ సేవలో మధిర సేవా సమితి చేస్తున్న కృషి అభినందనీయమని,ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా కొనసాగాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్,మాధవరపు నాగేశ్వరరావు,జిల్లా కాంగ్రెస్ నాయకులు మిర్యాల వెంకటరమణ గుప్త,డాక్టర్ కోట రాంబాబు,బాబ్లా,మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలపుల వెంకటేశ్వర్లు,జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి వనమా కిరణ్ కుమార్,పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వంగవీటి రాజశేఖర్,పుల్ల ఖండం చంద్రశేఖర్,14 వ వార్డు కౌన్సిలర్ శ్రీపాల శెట్టి వెంకట్రావు,నకిరి కంటి గోవిందు,మధిర పట్టణంలోని వివిధ సేవా సంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల అక్రమ అరెస్టు అప్రజాస్వామికం



**మంథని, మే 15 ( వుదయం ప్రతినిధి )**

తెలంగాణ ఉద్యమకారుల అక్రమ అరెస్టు అప్రజాస్వామికమని రాష్ట్ర నాయకులు మంథని విజయకుమార్ అని అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలో తెలంగాణ ఉద్యమకారులు అక్రమ అరెస్టులను వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ను అరెస్టు చేయడం సమంజసం కాదని వాపోయారు. ఉద్యమకారులకు న్యాయం చేస్తామని చెప్పిన వారు అరెస్టు చేయడం సరికాదని పేర్కొన్నారు. కొత్త సంఘాల ముట్టడి పిలుపుకు అసలైన ఉద్యమకారులను అరెస్టు చేయడం బాధాకరమని అన్నారు. చీమ శ్రీనివాస్ స్థాపించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కు మిగతా ఉద్యమ సంఘాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు వేల్పుల గట్టయ్య, జిల్లా నాయకులు గుర్రం దేవేందర్ గౌడ్, కుంట బద్రి, డివిజన్ నాయకులు గోగుల రాజిరెడ్డి, మండల నాయకులు జాడి జంపన్న, బండారి సుధాకర్, బుచ్చన్న, శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు

# పురపాలక ప్రజల ఆరోగ్యమే మాకు శ్రేయస్కరం

## ఓపెన్ జిమ్ ను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్



**మంథని, మే 15:(వుదయం ప్రతినిధి )**

మంథని పురపాలక ప్రజల ఆరోగ్యమే మాకు శ్రేయస్కరమని మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం మంథని మున్సిపల్ పరిధిలోని జూనియర్ కళాశాల మైదానంలో ఓపెన్ జిమ్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలక ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని నూతన ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని ఆయన తెలిపారు. దైనందిన జీవితంలో రోజుకు కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేస్తే ఆరోగ్యంగా ఉంటామని ఆయన సూచించారు. త్వరలోనే మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభం చేయడం జరుగుతుందని. పురపాలక ప్రజలు ఓపెన్ జిమ్ అందుబాటులోకి వచ్చిన తర్వాత సద్వినియోగం చేసుకోగలరని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మంథని మున్సిపల్ కౌన్సిలర్ మాచిడి రాజు గౌడ్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అంకరి కుమార్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, సీనియర్ పాత్రికేయులు కొమురోజు చంద్రమోహన్, తగరం రాజు, గంధం ఆంజనేయులు, ప్రముఖ పారిశ్రామికవేత్త కొమురవెల్లి విజయ్ కుమార్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రామ్మూర్తి, కనుకుంట్ల స్వామి, సిలివేరి రవీందర్, శ్రీనివాస్, మల్లారెడ్డి, రావికంటి శ్రీనివాస్, వేల్పుల పోచం, తదితరులు పాల్గొన్నారు .

# సీనియర్ సిటిజన్లను గౌరవించడం సమాజ భాధ్యత

## హరి అశోక్ కుమార్ అధ్యక్షులు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్

**కోరుట్ల, మే 15 ( వుదయం ప్రతినిధి ) :**

భారత దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాల్లో వృద్ధుల సంఖ్య పెరుగుతోంది ఐక్యరాజ్య సమితి లెక్కల ప్రకారం 2021 నాటికీ ప్రపంచంలో వృద్ధుల జనాభా 76 కోట్లకు చేరింది. 2080 నాటికి 60ఏళ్ళు అంతకు పై బడిన వారి సంఖ్య 18ఏళ్ల లోపు పిల్లలను మించి పోయి 220 కోట్లకు చేరుతుందని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి భారత దేశంలో ప్రస్తుతం 15 కోట్లుగా ఉన్న వృద్ధుల జనాభా 2050 నాటికి 34 కోట్లకు చేరనుంది. ఓపిక ఉన్ననాళ్ళు సమాజ ప్రగతిలో తమ వంతు పాత్ర పోషించి ముదిమి దశకు చేరిన వారిని కంటికి రెప్పలా కాచుకోవడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కర్తవ్యం అలాగే సమాజానికి జీవితాంతం సేవలు చేసిన వృద్ధులను గుర్తిస్తూ విలువ ఇవ్వడం వారి దిన చర్యలు వైద్య నిర్ణయాలు నివాస పరిస్థితులపై నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ ఇవ్వడం ద్వారా కుటుంబ సభ్యులతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు వృద్ధుల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టాలి

**విదేశాల్లో విధాన చర్యలు...**

వృద్ధుల గౌరవాన్ని పరిరక్షించడానికి నార్వే లో 2011 లో అమల్లోకి వచ్చిన "డిగ్నిటీ గ్యారంటీ " వృద్ధులకు గౌరవ ప్రదమైన వ్యక్తిగత సంరక్షణను నిర్ధారిస్తుంది. ఫిన్లాండులో 2013 లో అమల్లోకి వచ్చిన చట్టం వృద్ధులు సురక్షితంగా అర్ధవంతంగా జీవించేందుకు థోహదపడుతున్నది డెన్మార్క్ ప్రభుత్వం వృద్ధుల జీవన నాణ్యత స్వాతంత్ర్యము పోషణ గౌరవ ప్రదమైన మరణం పై దృష్టి పెడుతున్నది స్వీడెన్ లో సామాజిక సేవల చట్టంలో చేసిన మార్పులు వృద్ధుల సంక్షేమం భాగస్వామ్యం గోప్యత గౌరవం ప్రధాన భాధ్యతలుగా కొనసాగుతున్నాయి ఆస్ట్రేలియాలో ఫ్రీ ఓల్డ్ ఏజ్ హోమ్స్ హెల్త్ కేర్ హోమ్స్ సౌకర్యం ఉంది. ఫుడ్ ఐటమ్స్ లో వృద్ధులకు 30 శాతం మినహాయింపు సౌకర్యం అన్ని మాల్స్ లో ఉంది ఓల్డ్ ఏజ్ పెన్షన్ 1000 డాలర్లు ఇచ్చే సౌకర్యం ఉంది చైనా లో "ప్రొటెక్షన్ ఆఫ్ రైట్స్ అండ్ ఇంట్రెస్ట్ ఆఫ్ ఎల్డర్ పీపుల్" అనే చట్టం ఉంది ఈ చట్టంలో తల్లిదండ్రులకు ఆహారం నివాసం వైద్యం వంటి అవసరాలను పిల్లలు అందించాల్సిన భాధ్యతలను తగు చర్యలను స్పష్టంగా పేర్కొన్నారు. బిడ్డల నిరాధరణ వేధింపులతో మరెందరో నరకం అనుభవిస్తున్నారు కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు మరి కొందరు మిస్సింగ్ అవుతున్నారు ఈ పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ అల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వయోదికులను గౌరవించడం సమాజం భాధ్యత అంటూ ఆ అసోసియేషన్ కార్యవర్గాల ప్రతినిధులు వయోవృద్ధుల సంక్షేమ చట్టం పై అవగాహన సదస్సు లు నిర్వహిస్తూ వయోధికుల్లో చైతన్యం కల్గిస్తున్నారు తల్లిదండ్రులు వయోదికుల పోషణ సంక్షేమ చట్టం2007లోని ముఖ్యంశాలను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టం ముఖ్య అంశాలను సూచించే బోర్డులు ఫ్లెక్సీ లను రాష్ట్రం లోని గ్రామ పంచాయతీల్లో మండల కార్యాలయాల్లో పోలీస్ స్టేషన్ల వద్ద జిల్లా కార్యాలయల వద్ద ఏర్పాటు చేసే కార్యక్రమం చేపట్టింది తద్వార వయోదికులకు యువతకు ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ యంత్రాంగానికి ఆ చట్టం పట్ల అవగాహన కలిగి వయోదికుల నిరాధారణ వేధింపులు తగ్గి పోగలవని మా అసోసియేషన్ విశ్వసిస్తోంది పౌరసమాజం ప్రభుత్వ యంత్రాంగం ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని మా తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కోరుకుంటోంది అయితే కేరళ రాష్ట్రంలో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక చట్టభద్దమైన వయోధుకుల రాష్ట్ర కమిషన్ ను తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతయినా ఉంది ఆ కమిషన్ లో రాజకీయాలకు అతీతంగా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అసోసియేషన్స్ ద్వారా విశిష్ట సేవలు అందిస్తున్న రాష్ట్రస్థాయి రిటైర్డ్ ఉన్నత అధికారి అయిన పి నర్సింహా రావును రాష్ట్ర కమిషన్ చైర్మన్ గా నియమిస్తే వృద్ధులకు ఎలాంటి పక్షపాతం లేకుండా న్యాయం జరుగుతుంది ఆర్టీసీ బస్సుల్లో 50శాతం రాయితీ ఇవ్వాలి అన్ని



ప్రభుత్వ ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్యం అందించాలి కోవిడ్ ముందు వరకు వున్న రైలు ప్రయాణాల్లో ఉన్న రాయితీని పునరుద్దరించాలి సంరక్షణ చట్టం మేరకు పోలీస్ అధికారులు నిరాధరణ వేధింపులకు హింసలకు గురవుతున్న వృద్ధులకు సత్వర న్యాయం చేయాలి వృద్ధులు ఎక్కడ ఆత్మహత్యలు చేసుకున్నా విచారించి భాధ్యులు అయిన వారిపై చర్యలు తీసుకోవాలి ఏదేశానికయినా వృద్ధులంటే అనుభవ సంపన్నులు తల్లిదండ్రులను చూసుకోవడం మనపై ఎవరో మోపిన భాధ్యత కాదు అది మన అస్తిత్వానికి మూలం ఇప్పటికయినా మన మన విలువలను గుర్తు చేసుకొని తల్లిదండ్రులను గౌరవిస్తూ వారికి అవసరమైన పోషణ భద్రత అందించాలి దేశ రాష్ట్ర అభివృద్ధిలో వయోదికుల భాగస్వామ్యాన్ని పెంచడంతో పాటు వారికి మౌలిక సదుపాయల కల్పన రక్షణ తదితరాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యమివ్వాలి

# టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్ విభాగాల్లో పతకాల పంట

## జాతీయ స్థాయిలో

## కరీంనగర్ పోలీస్ కీర్తిని చాటిన హుజురాబాద్ ఏసీపీ మాధవి



**కరీంనగర్, మే 15 ( వుదయం ప్రతినిధి):**

ఉత్తరప్రదేశ్‌లోని లక్నో నగరంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన "అఖిల భారత పోలీస్ క్రీడా పోటీల లో కరీంనగర్ జిల్లా, హుజూరాబాద్ ఏసీపీ వి. మాధవి అద్భుత ప్రదర్శనతో రాణించి ఘన విజయం సాధించారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన గట్టి పోటీని తట్టుకొని, టేబుల్ టెన్నిస్ మరియు బ్యాడ్మింటన్ విభాగాల్లో ఆమె ఏకంగా నాలుగు పతకాలను కైవసం చేసుకుని రాష్ట్ర పోలీస్ శాఖకు, కరీంనగర్ కమిషనరేట్‌కు తీరని కీర్తిని తెచ్చిపెట్టారు. టేబుల్ టెన్నిస్ విభాగంలో రజత పతకం, మిక్స్‌డ్ డబుల్స్ పోటీలలో గట్టి పోటీనిచ్చి కాంస్య పతకం, కైవసం చేసుకుంది. జాతీయ స్థాయిలో ఒకే క్రీడా పోటీలలో టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్ వంటి భిన్నమైన విభాగాల్లో నాలుగు పతకాలు సాధించి, సరికొత్త రికార్డు సృష్టించిన హుజూరాబాద్ ఏసీపీ మాధవి ని పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం మరియు సహచర అధికారులు ఘనంగా అభినందించారు. విధి నిర్వహణలో ఎంతో బిజీగా ఉంటూనే, క్రీడల పట్ల మక్కువతో కఠోర శ్రమకోర్చి జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం అందరికీ ఎంతో స్ఫూర్తిదాయకమని అని అభినందించారు.

# ధర్మపురి మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుల ఏకగ్రీవ ఎన్నిక

## అభినందించిన చైర్‌పర్సన్ నాగలక్ష్మి



**ధర్మపురి,మే15(వుదయం ప్రతినిధి ):**

ధర్మపురి పురపాలక సంఘ కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో ముగి సింది.మున్సిపల్ కార్యాలయం లో శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ వేముల.నాగలక్ష్మి అధ్య క్షతన కోఆప్షన్ సభ్యుల ఎన్నికకై మూడవ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నాలుగు కోఆప్షన్ స్థానాలకు స భ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు.స్పెషల్ నాలెడ్జ్ కోటా ఆశెట్టి మమత,గరిగే అరుణ,మొహ్మద్ నఫీజ్ సుల్తానా,షౌకత్ పాషా ఎన్నికయ్యారు.ఏకగ్రీవంగా ఎన్ని కైన నూతన కోఆప్షన్ సభ్యులకు మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి,కమిషనర్ ఎం. శ్రీనివాస్ రావు, వైస్ చైర్ పర్సన్ ఇందారపు రామన్నలు శాలువాలు కప్పి శు భాకాంక్షలు తెలియజేశారు. పట్ట ణ అభివృద్ధికి నూతన సభ్యులు తమ వంతు సహకారాన్ని అందిం చాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు,టౌన్ ప్లా నింగ్ ఆఫీసర్ కె.శ్రీనివాస్, మేనే జర్ గంగాధర్,సానిటరీ ఇన్స్పెక్టర్ గంగాధర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సేంద్రియ సాగుతో ఆదాయం పెంచుకోవాలి: వ్యవసాయ శాస్త్రవేత్తలు

**హాజీపూర్, మే 15 (వుదయం ప్రతినిధి):**



రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా హాజీపూర్ మండలం గడ్పూర్ గ్రామంలో రైతు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన డా. జె. సాయి ప్రసాద్, డా. పి. శివకుమార్, మంచిర్యాల డివిజన్ వ్యవసాయ శాఖ ఏడీఏ కృష్ణ, మండల వ్యవసాయ అధికారి కృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతులకు అధిక రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం వల్ల మానవ ఆరోగ్యం, పర్యావరణం, వ్యవసాయ ఆదాయంపై కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. వరి, మొక్కజొన్న అవశేషాలను కంపోస్టుగా మార్చుకోవడం, పచ్చి ఎరువుల పంటలను ప్రోత్సహించడం, పంటల మార్పిడి విధానాన్ని అనుసరించడం ద్వారా నేల సారాన్ని పెంచుకుని ఆదాయం మెరుగుపరుచుకోవచ్చని సూచించారు. పప్పుధాన్యాలు, కూరగాయలు, పండ్ల పంటలు, ఆయిల్ పామ్ ఆధారిత అంతర పంటల సాగు ప్రాముఖ్యతను వివరించారు. వరి సాగులో నీటి సంరక్షణ కోసం ప్రత్యామ్నాయ తడుపుఎండబెట్టే విధానం, ఫార్మ్ పాండ్ల వినియోగం వంటి సమర్థవంతమైన నీటి నిర్వహణ పద్ధతులపై రైతులకు సూచనలు ఇచ్చారు.సహజ సేంద్రియ ఎరువులతో సమగ్ర వ్యవసాయ విధానం అనుసరించడం ద్వారా స్థిరమైన వ్యవసాయాభివృద్ధి, జీవనోపాధి భద్రత సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ డైరెక్టర్ జాల లింగన్న, వ్యవసాయ విస్తరణ అధికారి మౌనిక, స్థానిక ప్రజాప్రతినిధులు,రైతులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వద్దు: కలెక్టర్ సత్యప్రసాద్

**ధర్మపురి, మే15 (వుదయం ప్రతినిధి):**

వరి ధాన్యం కొనుగోళ్లు,నిల్వలు,మిల్లింగ్ ప్రక్రియను మరింత వేగ వంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఆయన ధర్మపురిమండలం జైన,రాజా రాం గ్రామాల్లోని ధాన్యం కొను గోలు కేంద్రాలను,దుబ్బలగూడెంలోని మొక్కజొన్న గోదామును,దమ్మన్నపేటలోని పరమేశ్వర, ధనలక్ష్మి రైస్ మిల్లులను ఆకస్మి కంగా తనిఖీ చేశారు.ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని తేమ శాతం పరిశీలించిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలన్నారు. అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు గన్నీ సంచులు, టార్పాలిన్ కవర్లను సిద్ధంగా ఉం చుకోవాలని సూచించారు.ధాన్యం కొనుగోలు పూర్తయిన వెంటనే ఆన్‌లైన్‌లో డాటా ఎంట్రీ పూర్తి చేసి,రైతుల ఖాతాల్లో డబ్బు లు జమ అయ్యేలా చూడాలన్నారు. రైస్ మిల్లుల వద్ద హమాలీలను అందుబాటులో ఉంచుకుని, లారీల అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని మిల్లర్లను ఆదేశించారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే రైతులకు ఇబ్బందులు ఎదురై తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఆర్డీవో మధుసూదన్, సివిల్ సప్లైస్ డీఎం జితేంద్ర ప్రసాద్, స్థానిక తహసీల్దార్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# మొక్కజొన్న కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**హాజీపూర్, మే 15 (వుదయం ప్రతినిధి):**




హాజీపూర్ మండలంలోని గుడిపేట, సబ్బపల్లి, టికన్నపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు సందర్శించి రైతులతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న సమస్యలను రైతులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు.మొక్కజొన్నను కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచి 20 నుంచి 25 రోజులు గడిచినా ఆన్‌లైన్ నమోదు, తూకం ప్రక్రియ పూర్తి చేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది రైతుల పేర్లను మాత్రమే నమోదు చేసి మిగిలిన వారిని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. గన్నీ సంచులు, కాంటా సౌకర్యాల కొరతతో కొనుగోళ్లు ఆలస్యమవుతున్నాయని తెలిపారు.రైతుల సమస్యలపై దివాకర్ రావు జిల్లా సహకార అధికారి సత్యనారాయణ గౌడ్, అదనపు కలెక్టర్ చంద్రయ్యలతో ఫోన్‌లో మాట్లాడి మొక్కజొన్న కొనుగోళ్లు వేగవంతం చేసి వెంటనే తరలించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తేమ శాతం పేరుతో రైతులకు అన్యాయం చేయకుండా ప్రతి గింజను మద్దతు ధరకు కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించి, వరి ధాన్యం కొనుగోళ్లను కూడా వేగవంతం చేసి రైతులకు వెంటనే చెల్లింపులు జరిగేలా చూడాలని సూచించారు. రైతుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించిన దివాకర్ రావు, అధికారులు తక్షణమే స్పందించి కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. అవసరమైతే రైతుల తరఫున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ను కలిసిన నూతన మండల అధ్యక్షులు

**కరీంనగర్ మే 15 (వుదయం ప్రతినిధి):**

నూతనంగా నియామకమైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకు పుష్ప గుచ్చం అందించి నియామకాలపై కృతజ్ఞతలుతెలిపారు.అనంతరం పార్టీ మండల అధ్యక్షులను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మానకొండూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, గన్నేరువరం మండల పార్టీ అధ్యక్షుడు బొద్దు సునీల్, బెజ్జంకి మండల పార్టీ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, ఇల్లంతకుంట మండల పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డితోపాటు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, పార్టీ మాజీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు



ఇటీవల తాళ్లపల్లి సంపత్ గౌడ్, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, అలువాల కోటి, ఎం.ఓదెలు గౌడ్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, బండి మల్లేశం,వి.శ్రీనివాస్ గౌడ్,కోంద్ర సురేష్, బైర సంతోష్, శానగొండ శ్రావణ్ కుమార్,మధుసూదన్ రెడ్డి,డాక్టర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది కలిగించొద్దు

**హాజీపూర్, మే 15 (వుదయం ప్రతినిధి):**

హాజీపూర్ మండలంలోని సబ్బేపల్లి, టీకన్నపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం కేంద్రాల నిర్వాహకులతో కొనుగోలు ప్రక్రియపై వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా దివాకర్ రావు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తేమ శాతం పేరుతో అధిక కోతలు విధిస్తున్నారని రైతులు తమ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యం తడిసిపోదన్నారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# కొనుగోలు ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు: జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

- రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలి
- ధాన్యం కొనుగోలు, రవాణా వేగవంతం చేయాలి

**ధర్మపురి మే 15(వుదయం ప్రతినిధి):**

జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు, రవాణా,మిల్లులలో లోడింగ్, అన్‌లోడింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధి కారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో సివిల్ సప్లై అధికారులు,ధర్మపురి నియో జకవర్గ స్థాయి అధికారులు,రైస్ మిల్లర్లతో ఆయన సమీక్షా సమా వేశం నిర్వహించారు.ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు విక్రయించిన ధాన్యాన్ని సకాలం లో మిల్లులకు తరలించాలని, మిల్లుల వద్ద లారీలు ఎక్కువసేపు నిలిచి పోకుండా తక్షణమే క్లియర్ చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాం టి ఇబ్బందులు కలగకుండా మౌలి క సదుపాయాలు కల్పించాలన్నా రు.మిల్లర్లు సమన్వయంతో పని చేస్తూ అన్‌లోడింగ్ ప్రక్రియను నిరంతరాయంగా కొనసాగించా లని స్పష్టం చేశారు. కొనుగోలు ప్రక్రియలో అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ,పారదర్శకంగా వ్యవహరించాలని, ఎలాంటి నిర్ల క్ష్యాన్ని సహించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై అధికారులు, ధర్మపురి తహసీల్దార్లు,రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.



# మాదిగలకు రాజకీయ అవకాశం కల్పించిన పార్టీనే ఆదరిస్తాం

- అణిచివేయాలని చూస్తే అంతుచూస్తాం
- మాదిగల చైతన్యం కోసమే మాదిగ శక్తి సంస్థను స్థాపించాం
- మాదిగల ఓటు మాదిగలకే అనే నినాదంతో ముందుకెళ్లాం
- మాదిగ మహాశక్తి కోర్‌కమిటి సభ్యుడు అసంపల్లి శ్రీనివాస్

**మంథని, మే 15: ( వుదయం ప్రతినిధి )**

తెలంగాణ రాష్ట్రంలో 70లక్షల మంది మాదిగలు ఉన్నా రాజకీయంగా అణగదొక్కుతున్నారని, రాజకీయ అవకాశం కల్పించిన పార్టీనే ఆదరిస్తామని మాదిగ మహాశక్తి కోర్ కమిటి మెంబర్ అసంపెల్లి రమేష్ అన్నారు. శుక్రవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుదూ ఒక్కో నియోజకవర్గంలో సుమారు 50వేల మంది ఓటర్లుగా మాదిగలు ఉన్నా రాజకీయ అవకాశాలు కల్పించడం లేదని ఆయన వాపోయారు. ఎంపీటీసీ సర్పంచ్‌లుగా టికెట్ ఇవ్వడం లేదని, జెడ్పీటీసీలుగా ఏ పార్టీ గుర్తించడం లేదన్నారు. ఇక ఎంపీ, ఎమ్మెల్యేల పరిస్తితి చూస్తే దేశ స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు కూడా పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో తీరని అన్యాయం మాదిగలకు జరుగుతోందన్నారు.రాష్ట్రంలో మూడు ఎంపీ స్థానాలు ఉంటే మూడింటిలో ఒక్కటి కూడా మాదిగలకు ఇవ్వలేదన్నారు. ఎమ్మెల్యే స్థానాల్లో కూడా తీరని అన్యాయం చేసిండ్లని ఎమ్మెల్సీ స్థానం ఒక్కటి కూడా మాదిగలకు ఇవ్వలేదన్నారు. 70లక్షల మంది మాదిగల రిప్రజంటేషన్ పార్లమెంట్‌లో అవసరం లేదా అని ఆయన ప్రశ్నించారు. ఇంతటి జనాబా కల్గిన మాదిగల ఓట్లతోనే కదా గెలిచిందని ఆయన ప్రశ్నించారు. ఈ క్రమంలో మాదిగలను చైతన్యం చేయడానికి మాదిగల ఓటు మాదిగలకే అనే నినాదం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. ఏ పార్టీ మదిగలను గుర్తిస్తదో పార్టీలకు అతీతంగా ఉండి పార్టీకి మద్దతు ఇస్తామని, ఏ పార్టీ మాదిగలకు టికెట్ ఇస్తదో అ పార్టీకి ఓటు వేసి మా అభ్యర్థిని గెలిపించుకుంటమని తెలిపారు. మాదిగలను గుర్తించి గౌరవప్రదమైన పదవిలో పెడుతదో ఆపార్టీ పక్షాన నిలబడటానికి రెడీగా ఉన్నట్లు ఆయన చెప్పారు. మాదిగలను ఏ పార్టీ అణగదొక్కాలని చూస్తుందో ఆ పార్టీ అంతు చూస్తమని ఆయన స్పష్టం చేశారు. ఇందుకోసం మాదిగ మహాశక్తి అనే సంస్థను మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. మాదిగల ఓటు మాదిగలకే అనే నినాదంతో ఓట్లు మావి అయితే సీట్లు ఎట్లా మీవి అయితయని అని ప్రశ్నిస్తూ 15నియోజకవర్గాల్లో పోటీ చేసేందుకు మాదిగలను సమీకరిస్తున్నట్లు వివరించారు. ఈ క్రమంలో మాదిగల మహాశక్తి ఆత్మీయ సమ్మెళనం పెద్దపల్లిలోని ఎంబీ గార్డెన్‌లో ఈ నెల 17న ఏర్పాటు చేసినట్లు ఈ సమావేశానికి మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, రామగుండం మున్సిపల్ చైర్మన్ మహంకాళి స్వామితో పాటు తదితరులు హాజరవుతున్నట్లు చెప్పారు. పార్లమెంట్ స్థాయిలో ఉన్న పెద్దపల్లి, ధర్మపురి, మంథని, చెన్నూరు, మంచిర్యాల, బెల్లంపల్లి, పరిధిలోని మాదిగలను ఏకం చేసి సముచిత న్యాయం జరిగేలా సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మంథని పరిధిలోని మాదగలు ఈ ఆత్మీయ సమావేశాని పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నాయకులు అసం తిరుపతి, బత్తుల శంకర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పేరుతో గందరగోళం సృష్టించే వారిపై చర్యలు తీసుకోవాలి

## సీఎం క్యాంపు కార్యాలయ ముట్టడితో తమకు ఎలాంటి సంబంధం లేదు: టీయూఎఫ్

**మంథని మే 15 ( వుదయం ప్రతినిధి )**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టీయూఎఫ్) పేరుతో కొందరు వ్యక్తులు గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని, దీనిపై సమగ్ర విచారణ చేపట్టి అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె రాజేశం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల శంకర్, కమాన్‌పూర్ మండల అధ్యక్షుడు దాసరి రామస్వామిలు ప్రకటనలో పేర్కొన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రసాధన కోసం రాష్ట్ర అధ్యక్షుడు చీమా శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం శాంతియుతంగా ఉద్యమాలు నిర్వహిస్తోందని అందులో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించామని, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నిర్మించాలని కోరారు. తాము శాంతియుతంగా పోరాటం చేస్తున్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులను, మహిళ నాయకురాలను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. సీఎం క్యాంపు కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరంకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. తమ ఫోరం పేరుతో కొన్ని సంఘాలు ఏర్పాటు చేసి ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ అంశంపై పూర్తిస్థాయి విచారణ జరిపి, ఫోరం పేరును దుర్వినియోగం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



ప్రకటనలో మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె రాజేశం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల శంకర్, కమాన్‌పూర్ మండల అధ్యక్షుడు దాసరి రామస్వామి లు తెలిపారు. పాల్గొని మాట్లాడినట్లు తెలిపారు.

